మానేరు **జనత**®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

9.06.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 52 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## వేట మొదలుపెట్టిన టీమిండియా..


07


# జెంటిల్‌మ్యాన్ దత్తాత్రేయ

## ఆయన రాజకీయ జీవితం ఆదర్శం

అలయ్ బలయ్ అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి

దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే.. నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ




02

'హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జెంటిల్ మ్యాన్‌కు ప్రతి రూపం.. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే.. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయం' అని తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కొనియాడారు.



# కొలువుదీరిన కొత్త మంత్రులు

## ప్రమాణం చేసిన మంత్రులు

డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రు నాయక్

నలుగురు తొలిసారి శాసనసభ్యులే

కేబినెట్‌లో కొత్తగా ఇద్దరు ఎస్సీ, ఒకరు బీసీ


ఉప సభాపతిగా ఎస్టీ(లంబాడ)కు పదవులు

**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వంలో కొత్తగా ముగ్గురు మంత్రులు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం మధ్యాహ్నం 12:19 గంటలకు రాజ్‌భవన్‌వేదికగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి (ఎస్సీ, మాల), మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి (బీసీ, ముదిరాజ్), ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ఎస్సీ, మాదిగ)తో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమక్షంలో కొత్త ప్రభుత్వంలోకి వీరు అడుగు పెట్టారు. ఈ సందర్భంగా నూతన మంత్రులుగా

మిగతా 2 లో







## 6 వేలు దాటిన కరోనా కేసులు..

24 గంటల్లో వైరస్‌తో ఆరుగురు మృతి

తెలుగు రాష్ట్రాలు అలర్ట్

తెలంగాణలో కంట్రోల్‌లోనే కొవిడ్

02



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి కన్నుమూత

కంటతడి పెట్టిన బీఆర్ఎస్అధినేత

సీఎం, ఇతర ప్రముఖుల నివాళులు

ముగిసిన అంత్యక్రియలు

పాడెమోసిన కేటీఆర్, హరీశ్‌రావు

03


02

## ఢిల్లీలో దారుణం..

9 ఏండ్ల బాలికపై లైంగికదాడి

సంచలనంగా సూట్‌కేస్ మర్డర్ కేస్



## ప్రాణాలతోనే గోతిలో..

కొండగట్టులో యువకుడు హత్య కలకలం

పాత కక్షల నేపథ్యంలోనే దారుణం

నిందితుల్లో పలువురు మైనర్లు?

03



# దోషిగా కాదు.. సాక్షిగా వెళ్లా

తప్పు చేసిన వారికి శిక్ష పడాలి

త్వరలో అన్ని బయట పెడుతా

ఎంపీ ఈటల రాజేందర్

**జనతా న్యూస్, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ వద్దకు తాను దోషిగా వెళ్లలేదని, సాక్షిగానే వెళ్లానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్నావంట కదా నువ్వు తప్పకుండా కమిషన్ ముందుకు సాక్షిగా రావాలని అన్నారని తెలిపారు. నేను

మిగతా 2 లో

## నేడు కాళేశ్వరం విచారణకు హరీష్‌రావు

భారీ కాన్వాయ్‌తో వెళ్లనున్న మాజీ మంత్రి

విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి


02

# టీజీ ఐసెట్ ప్రశాంతం

తొలి రోజు పరీక్షకు 21897మంది అభ్యర్థులు


03

ఎంబీఏ, ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే తెలంగాణ ఐసెట్ 2025 తొలిరోజు రెండు విడతల పరీక్షను సజావుగా నిర్వహించినట్లు టీజీ ఐసెట్ 2025 కన్వీనర్ అలువాల రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# చేప మందు పంపిణీ షురూ

నేటి వరకు కొనసాగనున్న ప్రక్రియ

క్యూలైన్‌లో గుండెపోటుతో వృద్ధుడి మృతి




# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్‌రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. సోమవారం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది.


03



# ఇదో దిక్కుమాలిన ఛాలెంజ్..

## బైకర్‌పై సజ్జనార్ సీరియస్

**జనతా న్యూస్, హైదరాబాద్ :** సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు కొందరు యువకులు చేస్తున్న పనులపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పిచ్చి పనులు చేస్తూ సమాజానికి ఏం నేర్పిస్తున్నారని ప్రశ్నించారు. తాజాగా ఓ యువకుడు ప్రమాదకర స్టంట్ చేస్తూ ఛాలెంజ్ విసరగా, ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో బైక్ నడుపుతున్న వ్యక్తి 5 లీటర్ల పెట్రోల్

మిగతా 2 లో

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 9 జూన్ 2025




# మేడిగడ్డ బ్యారేజీలో మృతదేహాలు లభ్యం

## ఆరుగురు మృతదేహాల వెలికితీత

## 18 గంటలపాటు కొనసాగిన గాలింపు చర్యలు

**మహదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం మేడిగడ్డ గోదావరిలో గల్లంతైన ఆరుగురు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. శనివారం అర్ధరాత్రి వరకు గల్లంతైన విద్యార్థుల ఆచూకి దొరకకపోవడంతో పరిస్థితులు అనుకూలించక గాలింపు నిలిపివేసిన అధికారులు ఆదివారం ఉదయమే మళ్లీ గాలింపు చర్యలను ప్రారంభించారు. మధ్యాహ్నం వరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. చివరి మూడు మృతదేహాల ఆచూకీ లభించకపోవడంతో మత్స్యకారుల వలలతో గాలించి స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను మహాదేవ్పూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈతకు వెళ్లి మృత్యువు ఒడిలోకి చేరిన పిల్లలను చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

**శుభకార్యం కోసం వచ్చి..**

మహాదేవ్ పూర్ మండలం అంబటిపల్లిలో పట్టి వెంకటస్వామి కుటుంబంలో ఈ నెల 5న జరిగిన ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు వచ్చిన పట్టి మధుసూదన్(18), పట్టి శివ మనోజ్(15), తొగరి రక్షిత్(13), కర్నాల సాగర్(16), మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన బొల్లెద్ల రాంచెందర్(17), పసుల రాహుల్(19) మృతి చెందారు. గల్లంతైన వారికోసం గ్రామానికి చెందిన ఈతగాళ్లతో పాటు అక్కడికి చేరుకున్న కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి గజ ఈతగాళ్లను పిలిపించి గాలించారు. సింగరేణి రెస్క్యూ టీంతో గాలించినా ఆచూకీ దొరకలేదు. ఘటన శనివారం సాయంత్రం 6 గంటలకు జరుగగా 18 గంటల నిరీక్షణ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆడిషనల్ ఎస్పీ నరేశ్ ఆధ్వర్యంలో ఎల్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్. అగ్నిమాపక సిబ్బంది. సింగరేణి రెస్క్యూ టీం, పోలీసులు చేపట్టిన ఆపరేషన్ మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో నలుగురు అంబట్పల్లికి చెందిన వారుకాగా, ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులని బంధువులు తెలిపారు. ఆటోను నదికి దగ్గర్లో నిలిపి వస్తున్న పట్టి వెంకటస్వామి కళ్లముందే ఆయన ఇద్దరు కుమారులు మధుసూదన్, మనోజ్లు గల్లంతవడంతో ఆయన కుప్పకూలారు.

# 6 వేలు దాటిన కరోనా కేసులు..

## 24 గంటల్లో వైరస్తో ఆరుగురు మృతి

## తెలుగు రాష్ట్రాలు అలర్ట్.. తెలంగాణలో కంట్రోల్లోనే కొవిడ్

**న్యూ ఢిల్లీ, జూన్8:** దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా? అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. దేశంలో కొత్తగా 11 వందలకు పైగా కేసు నమోదవ్వగా, మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు క్రాస్ చేసింది. గత 24 గంటల్లో కొవిడ్తో ఆరుగురు మృతి చెందడం బెంబేలెత్తిస్తోంది. కేరళలో ముగ్గురు, కర్నాటకలో ఇద్దరు మృతి, తమిళనాడులో ఒకరు కరోనాతో మృతి చెందారు. ఇక 1950 కేసులతో కేరళ టాప్లో ఉండగా ఆర్వాత 822 కేసులతో గుజరాత్ సెకండ్ ప్లేస్లో ఉంది. ఇక పశ్చిమ బెంగాల్లో 693 కేసులు నమోదవ్వగా, మహారాష్ట్రలో 595, కర్నాటకలో 366 యాక్టివ్ కేసులున్నారు. ఇటు ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులున్నట్లు వెల్లడించారు అధికారులు. ఇక దేశవ్యాప్తంగా కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో తెలుగు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. ఏపీ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో కొవిడ్ ప్రత్యేక వార్డులు, స్క్రీనింగ్ సెంటర్లను ప్రారంభించారు. కొవిడ్ పరీక్షలను కూడా పెంచాలని వైద్యారోగ్య శాఖ నుంచి ఆదేశాలొచ్చాయి. జ్వరం, దగ్గు, జలుబుతో ఎవరు వచ్చినా టెస్టులు తప్పనిసరి చేస్తున్నారు. ఇక తెలంగాణలో కొవిడ్ కంట్రోల్లోనే ఉంది. అయితే, కొవిడ్ కేసులు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే.. ఒకవేళ కేసుల సంఖ్య పెరిగినా సరే వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు అధికారులు. ఇప్పటికే ఆక్సిజన్ సిలిండర్లు, బెడ్లు, కావాల్సిన అన్ని సదుపాయాలతో రెడీగా ఉన్నాయని తెలిపారు. అన్ని జిల్లాలకు గైడ్లైన్స్ కూడా పంపించారు. మొత్తంగా ప్రస్తుతానికైతే ఆందోళన అక్కర్లేదంటున్న వైద్యులు. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందంటున్నారు.

# ఇదో దిక్కుమాలిన ఛాలెంజ్..

మొదటి పేజీ తరువాయి



బాటిల్ తీసుకుని, రెండు చేతులు వదిలేసి, డబ్బా మూత తీసి ట్యాంక్లో పెట్రోల్ పోశాడు. బైక్ 40 స్పీడ్ వెళుతున్నట్టు చూపించాడు. ఈ స్టంట్ చేసింది కూడా సింగిల్ రోడ్ పై కాస్త తేడా వచ్చిందంటే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. దీంతో వీడియోను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా షేర్చేశారు. ''ఓపెన్ ఛాలెంజ్' అంట!? ఫేమస్ అయ్యేందుకు ఇవేం పిచ్చి పనులు. సోషల్ మీడియా వైరల్ వెర్రి పట్టి ఎలాంటి కంటెంట్ చేస్తున్నారో ఆలోచించకుండా దిక్కుమాలిన వీడియోలు చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర వీడియోలతో ఏం సందేశం ఇస్తున్నారు మీరు. సమాజానికి ఏం నేర్పిస్తున్నారు. ఆలోచించండి' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కొలువుదీరిన కొత్త మంత్రులు



మొదటి పేజీ తరువాయి

బాధ్యతలు స్వీకరించిన వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, శాసనసభ ఉప సభాపతి బాధ్యతలు స్వీకరించిన రామచంద్రునాయక్కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్గా రామచంద్రునాయక్ (లంబాడ) ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది.

తొలిసారి నలుగురు ఎస్సీ మంత్రులు..

సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రమే కేబినెట్లో ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలు భట్టి విక్రమార్క(మాల), దామోదర రాజనర్సింహ ఉండగా, తాజా మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కేబినెట్ లో చేరారు. వారిలో వివేక్ వెంకటస్వామి (మాల), అడ్లూరి లక్ష్మణ్కుమార్ (మాదిగ) మంత్రులుగా ప్రమా ణస్వీకారం చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తొలిసారి నలుగురు ఎస్సీ శాస నసభ్యులు మంత్రులుగా ఉన్నారు. ఇక బీసీల నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం కల్పించారు. ఎస్టీల నుంచి రామచంద్రునా యక్ (లంబాడ)కు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్గా అవకాశం కల్పించారు. కాగా, ఈ నలుగురు కూడా ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. వివేక్ కు మాత్రం గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం ఉ ంది. అయితే, కాంగ్రెస్పార్టీ నుంచి ఏడుగురు బీసీ ఎమ్మెల్యేలు గెలవగా, ప్రస్తుతం ఇద్దరు బీసీ మంత్రులుగా ఉన్నారు. కొత్తగా ముదిరాజ్ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి కొత్తగా సామాజిక వర్గానికి కేబినెట్లో చోటు కల్పించారు. దీంతో తెలంగాణ మంత్రివర్గంలో బీసీ కమ్యూనిటీకి చెందిన వారు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఎస్టీ విషయానికొస్తే ఇప్పటి ఆదివాసీల సామాజిక వర్గానికి చెందిన సీతక్క మంత్రిగా కొనసాగుతున్నారు. లంబాడలకు అవకాశం కల్పించకపోవడంతో వారిని సంతృప్తి పరిచేలా రామచంద్రు నాయక్కు డిప్యూటీ స్పీకర్గా అవకాశం ఇచ్చారు. కొత్తగా మంత్రిగా విస్తరణలో రెడ్డి కమ్యూనిటీకి అవకాశం ఇవ్వలేదు. ఇప్పటికే సామాజిక వర్గం నుంచి ముగ్గురు మంత్రులుగా ఉన్న విషయం తెలిసిందే.



# జెంటిల్మ్యాన్ దత్తాత్రేయ

## ఆయన రాజకీయ జీవితం ఆదర్శం

## అలయ్ బలయ్ అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్రెడ్డి

## దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే.. నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ

**హైదరాబాద్:** 'హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జెంటిల్ మ్యాన్కు ప్రతి రూపం.. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే.. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయం' అని తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కొనియాడారు. హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో ఆదివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన 'ప్రజల కథే.. నా ఆత్మకథ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా చంద్రబాబు, రేవంత్రెడ్డి హాజరై మాట్లాడారు. దత్తన్న అని ప్రేమగా పిలుచుకుంటారని నారా చంద్రబాబునాయుడు గుర్తుచేశారు. 40 ఏళ్ల క్రితం పాత రోజులు ఇప్పుడు గుర్తుకువస్తున్నాయని చెప్పారు. సాధారణ వ్యక్తి జాతీయ స్థాయికి ఎదగడం మాములు విషయం కాదని ఉద్ఘాటించారు. దత్తాత్రేయది పేరుకు హిందుత్వం.. మతం భారతీయమని వ్యాఖ్యానించారు. అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ అని అభివర్ణించారు. దత్తాత్రేయ కోరుకున్నది జనహితం.. ఆయనది లౌ కికవాదమని కొనియాడారు. లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్గా నిలిచారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఈ పుస్తకం ఉందని కొనియాడారు. ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలున్నాయని పేర్కొన్నారు. దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ కార్యక్రమంతో అన్నిపార్టీల నేతలను ఒక్క తాటిపైకి తీసుకొస్తున్నారని ప్రశంసించారు.

**ఉద్యమానికి ఒక స్ఫూర్తి 'అలయ్బలయ్'**

దత్తాత్రేయ నిర్వహించిన ఆలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఒక స్ఫూర్తిగా పని చేసిందని సీఎం రేవంత్రెడ్డి కొనియాడారు. గౌలిగూడ గల్లీ నుంచి హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఎదిగారని కొనియాడారు. తన సుదీర్ఘ ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులు చూశారని, ఏ రోజూ ప్రజలతో సంబంధాలు కోల్పోలేదని చెప్పారు. పుస్తకా విష్కరణకు అన్ని పార్టీల నేతలు వచ్చారని, దత్తాత్రేయ బీజేపీ నేత అని, ఒక పార్టీ కార్యక్రమం అనే భావన ఎవరికీ లేదన్నారు. ఒక మర్యాద కలిగిన రాజకీయ నాయకుడిగా ఆయన చూస్తారని పేర్కొన్నారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. నూతనంగా రాజ కీయాల్లోకి వచ్చే వారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకం చదవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉ ందన్నారు. జాతీయ స్థాయిలో వాజ్పేయికి ఉన్న గౌరవం.. రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉ ందని కొనియాడారు. హైదరాబాద్లో పీజేఆర్, దత్తాత్రేయ. పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని చెప్పారు. జంట నగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది వీరు ఇద్దరే అని అన్నారు. 'నేను స్కూల్ మోదీ దగ్గర.. కాలేజీ ఏపీ సీఎం చంద్రబాబు వద్ద చదువుకున్నా.. ఉ ద్యోగం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నా' అంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాల్లో నీతి, నిజాయితీ... సిద్ధాంతాలు ముఖ్యం: వెంకయ్యనాయుడు**

బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ రచించారని తెలిపారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ.. సిద్ధాంతాలు ముఖ్యమని ఉద్ఘాటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే వారికి ఎన్నికల్లో సరైన జవాబివ్వాలని వెంకయ్యనాయుడు తెలిపారు.

# దోషిగా కాదు.. సాక్షిగా వెళ్లా



మొదటి పేజీ తరువాయి

తప్పకుండా వస్తాను, మా పార్టీ, కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను, తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాదని అన్నారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల కార్యక్రమంలో ఈటల ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మోడీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదన్నారు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు, ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నదని, రేవంత్కు నీతి, నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ను బయట పెట్టాలని, చేతకాకపోతే సీబీఐకి అప్పగించాలని, దోషులకు శిక్ష పడేలా చేస్తామని రేవంత్రెడ్డికి సవాల్చేశారు. ఇప్పుడున్న కమిషన్ను ఆరుసార్లు పొడిగించారని, ఈ పరిస్థితుల్లో దోషులను బయట పెట్టకపోతే శిక్ష తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైడ్రా, మూసి, లగచర్లలాంటి ఘటనలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు తమ మీద దాడి చేస్తారని, ఈ దాడులను తిప్పి కొట్టే సత్తా ఉండాలని కార్యకర్తలకు సూచించారు.

**అన్నీ బయటపెడతా**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు అన్ని త్వరలో బయటపెడతానని ఈటల రాజేందర్ కీలక ప్రకటన చేశారు. కేసీఆర్ ను రక్షించాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ ఎంక్వైరీపై సంచలన కామెంట్స్ చేశారు. కమిషన్ ఎదుట హాజరై ఆనాటి ఆర్థికశాఖ మంత్రిగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, అందులో తన పాత్రను వివరించానని చెప్పారు. కావాలనే కాంగ్రెస్ మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదన్నారు.

# నేడు కాళేశ్వరం విచారణకు హరీష్రావు

## భారీ కాన్వాయ్తో వెళ్లనున్న మాజీ మంత్రి

## విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

**హైదరాబాద్, జూన్8:** కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా ఆ నాటి నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్రావు సోమవారం విచారణకు హాజరుకానున్నారు. సోమవారం ఉదయం కమిషన్ కార్యాలయం బీఆర్కేఆర్ భవన్లో జరిగే విచారణకు హాజరవుతారు. కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ విచారణలో భాగంగా ప్రాజెక్టు బ్యారేజీలో నిర్ణయించడంలో కీలక వ్యక్తిగా హరీశ్రావు నీటిపారుదల శాఖను నిర్వహించారు. కమిషన్ ముందు ఆయన చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. హరీశ్ రావు కూడా సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించానని చెపుతారా లేక, అన్నింటికి క్యాబినెట్, నిపుణుల కమిటీ ఆమోదం ఉందని చెబుతారా అనేది ఆసక్తి నెలకొంది. కాళేశ్వరం కమిషన్ ముందు 114 వ్యక్తిగా మాజీ మంత్రి హరీశ్ రావు హాజరుకానున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందీళ్ల బ్యారేజీలను అక్కడ నిర్మించాలని నిర్ణయించింది ఎవరు? అక్కడే ఎందుకు నిర్మించారు? క్యాబినెట్ ఆమోదం ఉందా? తదితర అంశాలను ప్రశ్నలు అడిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరో వైపు హరీష్ రావు విచారణకు తన అనుచరులతో కలిసి భారీ కాన్వాయ్తో రానున్నట్లుగా పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే మాజీ మంత్రి ఈటల రాజేందర్ విచారణ పూర్తి అయింది. ఈ నెల 11న కేసీఆర్ విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి కన్నుమూత

**కంటతడి పెట్టిన బీఆర్ఎస్‌అధినేత**

**సీఎం, ఇతర ప్రముఖుల నివాళులు**

**ముగిసిన అంత్యక్రియలు**

**పాడేమోసిన కేటీఆర్, హరీశ్‌రావు**





**హైదరాబాద్:** బీఆర్ఎస్‌కు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(62) ఆదివారం ఉదయం 5.45 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ నెల 5న ఆయనకు గుండెపోటు రావడంతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. ఈ నెల 5న ఇంట్లో ఉండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు ఏఐజీకి తరలించారు. కార్డియాక్ అరెస్టుకు గురైనట్లు వైద్యులు తెలిపారు. సీపీఆర్ చేయడంతో తిరిగి గుండె కొట్టుకోవడం, నాడి, బీపీ సాధారణ స్థితికి రావడంతో.. ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగించారు. కొన్నాళ్లుగా ఆయన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. మూడు నెలల క్రితం కూడా ఏఐజీలో చేరారు. అప్పట్లో డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. తాజాగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ మృతిచెందారు.

**మూడు సార్లు ఎమ్మెల్యేగా..**

ఎన్టీఆర్ స్ఫూర్తితో మాగంటి గోపీనాథ్ 1982లో టీడీపీలో చేరారు. 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారు. ఎన్టీఆర్ స్వయంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. 2014లో తొలిసారి టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2018లో బీఆర్ఎస్ లో చేరి, ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి, హ్యాట్రిక్ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు. 2022లో బీఆర్ ఎస్‌హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్, కేటీఆర్, హరీష్ రావు.. తదితరులు ఆయన మృతిపై సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే గోపీనాథ్ మృతికి చంద్రబాబు సంతాపం తెలిపారు. గోపీనాథ్ రాజకీయ ప్రయాణం తెలుగుదేశంతోనే ప్రారంభమైందని తెలిపారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు గోపీనాథ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాగంటి గోపీనాథ్ మృతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మాజీ మంత్రి తలసాని, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, సబితా ఇంద్రారెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి.. తదితర నేతలు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

**కన్నీరు పెట్టిన కేసీఆర్**

మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, కన్నీరు పెట్టుకున్నారు. మాగంటి మృతదేహాన్ని చూసి ఆవేదన చెందారు. అనంతరం, మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాగంటి కుమారుడిని అప్యాయంగా దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు.

**అంజలి ఘటించిన సీఎం రేవంత్**

మాగంటి గోపీనాథ్ భౌతిక కాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. పూలమాల వేసి అంజలి ఘటించారు. గోపీనాథ్ అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఆస్పత్రి ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో మధ్యాహ్నం మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు జరిగాయి.



# టీజీ ఐసెట్ ప్రశాంతం

## తొలి రోజు పరీక్షకు 21897మంది అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్8:** ఎంబీఏ, ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే తెలంగాణ ఐసెట్ 2025 తొలిరోజు రెండు విడతల పరీక్షను సజావుగా నిర్వహించినట్లు టీజీ ఐసెట్ 2025 కన్వీనర్ అలువాల రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం మూడు విడతల్లో నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలను ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు 93 పరీక్షా కేంద్రాల్లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 91 పరీక్షా కేంద్రాల్లో రెండు విడతలుగా నిర్వహించారు. మొదటి విడతలో 24,330 మంది అభ్యర్థులకు గాను 21897 (90 శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 24,330 మంది అభ్యర్థులకు గాను 22,136(90.98 శాతం) మంది హాజరైనట్లు అల్వాల రవి తెలిపారు. రెండో విడత పరీక్షల్లో దివ్యాంగ అభ్యర్థులు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు వారు కోరుకున్న కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. మొదటి విడత ప్రశ్న పత్రాల సెట్ ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, టీజీ ఐసెట్ చైర్మన్ ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ , కన్వీనర్ ప్రొఫెసర్ రవిలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా టీజీహెచ్ఈసీ చైర్మన్ మాట్లాడుతూ అనతికాలంలోనే రాష్ట్రస్థాయి కామన్ ఎంట్రన్స్ లను నిర్వహించే శక్తి సామర్థ్యాలను ఎంజీయూ పెంపొందించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న విధానం మిగతా యూనివర్శిటీలను ఆదర్శప్రాయం అని అన్నారు.

# బాలికలకు హాస్టళ్లు మంజూరు చేయండి

## సీఎంకు ఆర్. కృష్ణయ్య లేఖ



**హైదరాబాద్, జూన్8:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ బాలికలకు హైదరాబాద్ లో 5, రంగారెడ్డిలో 4, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 4 కాలేజీ హాస్టళ్లను, అలాగే ఎస్టీ బాలురకు హైదరాబాద్‌లో 5, రంగారెడ్డిలో 4, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 4 కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ఒక లేఖ రాశారు. ఈ మూడు జిల్లాలలో ఎస్‌టీ విద్యార్థులకు కేవలం 25 లోపు హాస్టళ్లు మాత్రమే ఉన్నాయని, దీంతో ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు ప్రైవేటు హాస్టళ్లలో ఉండి చదువుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎస్సీ, ఎస్టీలకు అద్దె ఇళ్లు కూడా ఇవ్వడం లేదని ఆర్.కృష్ణయ్య తెలిపారు. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్య చదవడానికి ముందుకు వస్తున్నారని, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. మరి కొందరు ఎస్టీ విద్యార్థులు వారికి హాస్టల్ సీట్లు దొరకక చదువు మానేస్తున్నారని తెలిపారు. ఒక వైపు కేంద్రం, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు చదువుకోవడానికి అనేక పథకాలను ప్రకటిస్తున్న క్రమంలో కాలేజీ గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు హాస్టల్ సీట్లను పెంచాల్సిన అవసరం ఉందని ఆర్.కృష్ణయ్య సీఎంకు రాసిన లేఖలో డిమాండ్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్‌రావు



**హైదరాబాద్, జూన్8:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. సోమవారం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గత ఏడాది మార్చి 10న ఆయనపై కేసు నమోదైంది. మరుసటి రోజే ప్రభాకర్‌రావు మూడు నెలల కాల పరిమితి వీసాపై అమెరికా వెళ్లి తిరిగి రాలేదు. తాజాగా అమెరికా నుంచి భారత్ వచ్చేందుకు అవసరమైన ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్(ఈసీ-అత్యవసర పత్రం) జారీ అయింది. దీంతో ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రభాకర్‌రావును విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారన్న దానిపై విచారణ జరుగనుంది. ఇక ఎంతమంది ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న కోణంలో కూడా సిట్ అధికారులు దర్యాప్తు చేయనన్నారు. ప్రధానంగా రాజకీయ, సినీ ప్రముఖులు, జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

# చేప మందు పంపిణీ షురూ

**నేటి వరకు కొనసాగనున్న ప్రక్రియ.. క్యూలైన్‌లో గుండెపోటుతో వృద్ధుడి మృతి**




**హైదరాబాద్, జూన్8:** మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీని ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. సోమవారం ఉదయం వరకు చేప ప్రసాదం పంపిణీ కొనసాగుతుంది. చేప ప్రసాదం కోసం వచ్చే వారి కోసం ఈ సారి 42 క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. పంపిణీ కోసం ఫిషరీస్ శాఖ లక్ష చేపలను సిద్ధంగా ఉంచింది. బత్తిని కుటుంబ సభ్యులు పంపిణీ చేసే చేప ప్రసాదం స్వీకరించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీగా తరలివచ్చారు. ఆస్తమా, ఉబ్బసం, దగ్గు, దమ్ము లాంటి శ్వాసకోశ వ్యాధులు ఉన్న వారికి ఈ చేప ప్రసాదాన్ని ఇస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా చేప ప్రసాదం అందిస్తూ.. లక్షలాది మంది రోగులకు జబ్బు నయం చేసిన బత్తిని సోదరులకు కేంద్రం గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి పొన్నం. హర్యానా గవర్నర్ దత్తాత్రేయ కూడా చేప ప్రసాదం పంపిణీని పరిశీలించారు. బత్తిని సోదరుల కుటుంబ సభ్యులంతా 48గంటల పాటు చేప ప్రసాదం పంపిణీలో పాల్గొంటున్నారు. చేప ప్రసాదం కోసం వచ్చేవారి కోసం ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

**చేప ప్రసాదం పంపిణీలో విషాదం**

చేప ప్రసాదం పంపిణీలో తీవ్ర విషాదం నెలకొంది. చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడ్డ వృద్ధుడు ఒక్కసారిగా కుప్పకూలి మరణించాడు. అతనికి గుండెపోటు వచ్చిందని... ఈ తరుణంలోనే క్యూ లైన్ లోనే మరణించి ఉంటాడని చెబుతున్నారు అధికారులు. కాగా చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడి మరణించిన ఆ వృద్ధుడు మెదక్ జిల్లాకు సంబంధించిన సత్యనారాయణ అని తెలుస్తోంది. సత్యనారాయణ వయసు 77 సంవత్సరాల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు. అతని మృతి నేపథ్యంలో చేప ప్రసాదం పంపిణీ దగ్గర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రాణాలతోనే గోతిలో..


**కొండగట్టులో యువకుడు హత్య కలకలం**

**పాత కక్షల నేపథ్యంలోనే దారుణం**

**నిందితుల్లో పలువురు మైనర్లు?**



కొండగట్టు, జూన్8: జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టులో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ప్రాణాలతోనే యువకుడిని గోతిలో పెట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉప్పు రమణ రెడ్డి అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా కనిపించడం లేదు. దీంతో అతడి సోదరుడు నిరంజన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిరంజన్ ఫిర్యాదు ఆధారంగా అనుమానితులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయం బయటపడింది. పాత కక్షల నేపథ్యంలో జూన్ 2వ తేదీన రమణారెడ్డిని తీవ్రంగా చితకబాది ప్రాణాలతోనే భూమిలో పాతి పెట్టారు దుండగులు. కొండగట్టు గుట్ట పైకి వెళ్లే మెట్ల దారి పక్కన ఉపాధి హామీ కోసం తీసిన గుంతలో పాతిపెట్టారు. నిందితులు చెప్పిన వివరాల ఆధారంగా ఆదివారం ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టానికి తరలించారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ నెల 2వ తేదీన హత్య చేసి పాతిపెట్టినట్లు స్థానిక సీఐ నీలం రవి తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. 8 మంది కలిసి హత్య చేసినట్లు ఆయన వెల్లడించారు. నిందితుల్లో పలువురు మైనర్లు ఉన్నట్లు తెలిపారు.



# ఢిల్లీలో దారుణం..

**9 ఏండ్ల బాలికపై లైంగికదాడి**

**సంచలనంగా సూట్‌కేస్ మర్డర్ కేస్**

ఢిల్లీ, జూన్8 : ఢిల్లీలో దారుణం జరిగింది. 09 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, రక్తస్రావం అవతున్న స్థితిలో ఆమెను సూట్‌కేస్‌లో కుక్కి చంపినట్లు ఆదివారం పోలీస్ అధికారులు తెలిపారు. బాలిక కనిపించకుండా పోయిన తర్వాత, కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలింపు ప్రారంభించారు. కొన్ని గంటల తర్వాత, శనివారం సాయంత్రం నెహ్రూ విహార్‌లోని ఫ్లాట్‌లోని రెండో అంతస్తులో సూట్‌కేస్ కనిపించింది. ఇందులో బాలిక అపస్మారస్థితిలో కనిపించింది. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నార్త్ ఈస్ట్), ఆశిష్ మిశ్రా మాట్లాడుతూ.. శనివారం రాత్రి 8.40 గంటల ప్రాంతంలో, తొమ్మిదేళ్ల బాలిక గాయపడిన స్థితిలో కనిపించినట్లు పీసీఆర్ కాల్ వచ్చిందని తెలిపారు. బాలికను ఆమె తండ్రి ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు దయాల్‌పూర్ పోలీసులు తెలిపారు. అయితే, బాలిక చికిత్స తీసుకుంటున్న సమయంలోనే ఆమె మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. బాలికపై లైంగిక వేధింపుల సంకేతాలు ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. దయాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసుతో పాటు, తీవ్రమైన లైంగిక వేధింపులకు సంబంధించిన పోక్సో చట్టంలోని సెక్షన్ 6 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్, ఫోరెన్సిక్ బృందాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నాయి. నిందితుడి కోసం పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ని స్కాన్ చేస్తున్నారు. కాలనీలో ఉంటున్న ఒక వ్యక్తి బాలికను తన ఫ్లాట్‌కి తీసుకెళ్లినట్లు ఆమె తండ్రి చెప్పారు. బాలిక కుటుంబీలకు ఫ్లాట్‌కి చేరుకోగా, తాళం వేసి ఉంది. తాళాలు పగలగొట్టి చూడగా దుస్తులు లేకుండా బాలిక సూట్‌కేస్‌లో అపస్మారక స్థితిలో కనిపించిందని పోలీసులు తెలిపారు.



# మణిపూర్‌లో నిషేధాజ్ఞలు

**మెయితీ నేత అరెస్ట్‌పై నిరసనలు.. ఇంటర్నెట్ సేవల నిలుపుదల**

**ఇంఫాల్ :** మెయితీ రాడికల్ సంస్థ అరంబాయ్ తెంగోల్ నేత అరెస్ట్‌తో మణిపూర్‌లో శనివారం నుంచి హింసాత్మక నిరసనలు జరుగుతున్నాయి. ఆదివారం కూడా ఉద్రిక్తతలు కొనసాగడంతో పశ్చిమ ఇంఫాల్, తూర్పు ఇంఫాల్, థౌబల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో అధికారులు నిషేధాజ్ఞలు విధించారు. వీశాట్, వీపీఎన్ సౌకర్యాలతో పాటు ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను అయిదు రోజులపాటు నిలిపేశారు. నిరసనకారులు శనివారం రాత్రి రోడ్లపై పాత టైర్లు, ఫర్నిచర్‌లను తగులబెట్టారు.

%ఇంఫాల్‌లో భద్రతా సిబ్బందితో ఘర్షణకు దిగారు. ఖురాయ్ లాంమ్‌లోంగ్‌లో ఓ బస్సుకు నిప్పు అంటించారు. రాజ్ భవన్‌కు 200 మీటర్ల దూరంలోని కంగ్లా గేట్ వద్ద నిరసనకారులను చెదరగొట్టేందుకు భద్రతా దళాలు బాష్పవాయు గోళాలను ప్రయోగించాయి. నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు. కొందరు అరంబాయ్ తెంగోల్ కార్యకర్తలు పెట్రోల్‌తో ఆత్మాహుతి చేసుకుంటామని హెచ్చరించారు.

# అద్భుతం.. అత్యంత పొడవైన కేబుల్ ఫ్లై ఓవర్

**రాంచీలో అందుబాటులోకి**



**రాంచి, జూన్ 8:** గిరిజన నాయకుడు కార్తీక్ ఉరావ్‌కి అంకితం చేస్తూ జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ జూన్ 5న ప్రారంభించిన సిర్మటోలి-మేకాన్ ఫ్లై ఓవర్ రాంచి నగరానికి కొత్త అందాలు తీసుకువచ్చింది. ఈ వంతెనను అద్భుతం, అసాధారణం, చిరస్మరణీయంగా అభివర్ణిస్తూ రాత్రి వేళ ఫ్లైఓవర్ అందాలను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సోరెన్ అభివర్ణించారు.

రూ.372 కోట్ల వ్యయంతో నిర్మించిన 2.3 కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్ అద్భుతమైన డిజైనింగ్‌తో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విజయంతంగా నిర్మాణం పూర్తి చేసుకుంది. దేశంలో రైల్వే లైను పైన నిర్మించిన మొట్టమొదటి అతి పొడవైన కేబుల్ వంతెన ఇదే కావడం విశేషం. 12 మోనోపైల్స్(స్తంభాలు)తోపాటు 72 కేబుళ్లను ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఉపయోగించారు.

# వినియోగదారులను మాయ చేసే పద్ధతులు తొలగించాలి..

**ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌కు సీసీపీఏ ఆదేశం**



**న్యూఢిల్లీ:** వినియోగదారులను మాయ చేసి, వారి సమ్మతి లేకుండా, గుట్టుగా బిల్లును పెంచే పద్ధతులేమైనా ఉన్నాయేమో సొంతంగా ఆడిట్ చేసుకుని, వాటిని తొలగించాలని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌ను కేంద్ర వినియోగదారుల పరిరక్షణ సంస్థ (సీసీపీఏ) ఆదేశించింది. తమకు నచ్చిన దానిని ఎంపిక చేసుకునేందుకు వినియోగదారులకు గల స్వేచ్ఛను కట్టడి చేసే లేదా అనుచిత వ్యాపార లావాదేవీలకు దారి తీసే సూచనలు, నిబంధనలు, పద్ధతులు తమ ఇంటర్‌ఫేస్‌లలో ఉన్నాయేమో సొంతంగా తనిఖీ చేయాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ శనివారం చెప్పింది. ఇటువంటి డార్క్ ప్యాటర్న్‌లను తమ ఇంటర్‌ఫేస్‌ల నుంచి మూడు నెలల్లోగా తొలగించాలని తెలిపింది. డార్క్ ప్యాటర్న్‌లను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. వివిధ మంత్రిత్వ శాఖలు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు ఈ గ్రూప్‌లో ఉన్నారు.


**డార్క్ ప్యాటర్న్ అంటే..**

వినియోగదారులకు అదనపు ఉత్పత్తులను లేదా సేవలను అంటగట్టడం, విరాళాలను స్వీకరించడం కూడా డార్క్ ప్యాటర్న్‌లో భాగం. వినియోగదారుల సమ్మతి లేకుండానే ఇటువంటివాటిని చేర్చి, తద్వారా వారి నుంచి ఎక్కువ సొమ్మును ఈ-కామర్స్ సంస్థలు పొందుతాయి.

# నైరుతి రుతుపవనాల మందగమనం

**సీజన్ తొలివారంలోనే లోటు వర్షపాతం నమోదు**

**పెరిగిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు, వాతావరణశాఖ వెల్లడి**



**హైదరాబాద్, జూన్ 8 :** నైరుతి రుతుపవనాల గమనం మందగించడంతో రాష్ట్రవ్యాప్తంగా వానలు ముఖం చాటేశాయి. ఈ ఏడాది రుతుపవనాలు నిర్దిష్ట సమయం కంటే ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించినప్పటికీ ..ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. నాలుగు రోజులుగా నైరుతి రుతుపవనాల్లో ఎలాంటి కదలిక లేదని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 15 తర్వాత కొద్దిగా మార్పు వచ్చే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. జూలై మొదటి వారం నుంచి వర్షాలు స్థిరంగా ఉండే అవకాశముందని అంచనా వేస్తున్నారు. కాగా, సీజన్ మొదటివారంలో రాష్ట్రంలో -79 మి.మీ లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని నారాయణపేట -55 మి.మీ, యాదాద్రి-భువనగిరిలో -56 మి.మీ, సిద్దిపేటలో -57 మి.మీ, మహబూబాబాద్‌లో -58 మి.మీ, జనగామలో -58 మి.మీ, మేడ్చల్-మల్కాజిగిరిలో -59 మి.మీ లోటు వర్షపాతం నమోదవగా మిగతా 27 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నెలకొంది. మరోవైపు ఐదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. మంగళవారం పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశమున్నదని, వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**'మే' నెలలో 124 ఏండ్ల రికార్డు బ్రేక్**

'మే'నెలలో రికార్డుస్థాయి వర్షపాతం నమోదైంది. ఈ మేరకు కేంద్ర వాతావరణశాఖ ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది మేనెలలో దేశవ్యాప్తంగా 127.7 మి.మీ వర్షపాతం నమోదైనట్టు పేర్కొన్నది. 1901 సంవత్సరం మేనెలలో కురిసిన 100.9 మి.మీ వర్షపాతమే ఇప్పటి వరకు అత్యధికం కాగా, 124 ఏండ్ల తర్వాత ఆ రికార్డు బ్రేక్ అయిందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు భారతదేశం అంతటా విస్తరించడంతో ఈ రికార్డు నమోదైనట్టు వెల్లడించింది.

# ప్రజాసేవకు మరో అవకాశం

**కాకా ఆశయాలను కొనసాగిస్తా**

**ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా పనిచేస్తా**

**సింగరేణికి కొత్త గనుల కోసం కృషి చేస్తా**

**ఏ శాఖ ఇవ్వాలో సీఎం నిర్ణయిస్తారు: వివేక్**



**హైదరాబాద్, జూన్ 8 :** ప్రజలకు సేవ చేయడానికి తనకు మరో అవకాశం లభించిందని నూతన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్యకర్తల కోరిక మేరకు తన తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చానని, సుదీర్ఘ ప్రయాణం తరువాత ఇప్పుడు మంత్రి పదవి దక్కడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వివేక్ మీడియాతో మాట్లాడారు. "మా నాన్న వెంకటస్వామి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నేను ఆయనకు ఎలక్షన్ ఏజెంట్‌గా పనిచేశాను. ఆయన రాజకీయాల నుంచి రిటైర్ అవడంతో కార్యకర్తల కోరిక మేరకే 2009లో రాజకీయాల్లోకి వచ్చాను. గతంలో తెలంగాణ కోసం పోరాడాను. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ అవినీతిపైనా కొట్లాడాను. మా నాన్నను ఇప్పటికీ చాలా మంది గుర్తుంచుకున్నారు. ఆయన నిత్యం పేదప్రజల కోసమే పనిచేశారు. అవే విలువలు, వారసత్వాన్ని మాకు నేర్పించారు. అదే ఆలోచనలను నేను పాటిస్తూ, ముందుకువెళ్తాను. రేవంత్‌రెడ్డికి అండగా ఉంటూ, ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా పనిచేస్తాను" అని వివేక్ అన్నా రు. మంత్రిగా తనకు ఏ శాఖ ఇచ్చినా సమర్థంగా నిర్వహిస్తానని, ఏ శాఖ ఇవ్వాలనేదానిపై సీఎం రేవంతే నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. "మా ప్రాంతంలో సింగరేణి ఉంది. అక్కడ కొత్త గనులు వచ్చేలా ప్రయత్నం చేస్తా. గనులు వస్తే.. ఉద్యోగాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దాంతో సింగరేణి కూడా మరింత బలోపేతమవుతుంది. ఇక ఎన్నికల సమయంలో నేతకాని కార్పొరేషన్, లిడ్‌క్యాప్ సంస్థ పునఃప్రారంభం, మాల కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పాను. వాటిని అమలుచేసే దిశగా ముఖ్యమంత్రితో చర్చిస్తాను" అని వివేక్ చెప్పారు. మంత్రి పదవి కోసం తమ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, వినోద్ కూడా ప్రయత్నించారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. అయితే సామాజిక సమీకరణాలు, గతంలో తన తండ్రి చేసిన సేవలను అధిష్ఠానం పరిశీలించి నిర్ణయం తీసుకుందని తెలిపారు.

**వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి**

కేంద్ర మాజీ మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి (కాకా) కుమారుడైన వివేక్ వెంకటస్వామి 1957 నవంబరు 30న జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు. తండ్రి వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. 2009లో పెద్దపల్లి ఎంపీగా గెలుపొంది.. రాష్ట్రం కోసం ఢిల్లీ స్థాయిలో కృషిచేశారు. తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ జాప్యం చేస్తుందన్న కారణంతో 2013లో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస)లో చేరారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత మళ్లీ 2014లో కాంగ్రెసలో చేరారు. ఆ తరువాత 2016లో బీఆర్‌ఎసలోకి వెళ్లారు. 2019లో బీజేపీలో చేరారు. ఆ తరువాత 2023 నవంబరు 21న తిరిగి కాంగ్రెసలో చేరారు. వెంటనే జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున చెన్నూరు నియోజవర్గంలో పోటీచేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తరువాత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుంచి తన కుమారుడు వంశీకృష్ణను బరిలో దింపి ఎంపీగా గెలిపించడంలో సఫలీకృతులయ్యారు. వివేక్ సోదరుడు వినోద్ ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

**తనయుడి సంబరాలు!**

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో.. తనయుడు ఎంపీ వంశీకృష్ణ సంబరాలు చేసుకున్నారు. వివేక్ మంత్రి పదవి చేపట్టనున్న విషయం తెలిసి కార్యకర్తలు, అనుచరులు ఆయన ఇంటికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఎంపీ తీన్మార్ స్టెప్పులు వేశారు.




# జూలైలోనే స్థానిక ఎన్నికలు!

**స్థానిక పోరు తర్వాత పునర్వ్యవస్థీకరణ**

**ఆగస్టు 15 కల్లా పూర్తి... ఎన్నికల్లో పనితీరును బట్టి పునర్వ్యవస్థీకరణలో అవకాశం**

**హైదరాబాద్, జూన్ 8 :** మంత్రి వర్గ విస్తరణలో ముగ్గురికే అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఏకంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణను చేపట్టనుందా ?అంటే కాంగ్రెస్ పార్టీ వర్గాలు అవుననే అంటున్నాయి. అంతేకాదు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశముందనే చర్చ కూడా ఆ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలను జూలై, ఆగస్టు నెలల్లో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా జూలై మొదటి వారంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల తర్వాత పరిషత్ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలనూ నిర్వహించనున్నట్లు సమాచారం. మొత్తమ్మీద ఆగస్టు 15 కల్లా స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని చూస్తున్నట్టు తెలిసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బిల్లులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకున్నా పార్టీ పరంగా ఇస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళ్లే ఆస్కారం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరును ఆధారంగా చేసుకుని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశముందని విశ్వసనీయ సమాచారం.

నిజానికి, ఇటీవల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎన్నికలపైన సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. మంత్రుల పనితీరుపై పార్టీ అధిష్ఠానం రూపొందించిన ప్రగతి నివేదికను సీఎం ఈ సందర్భంగా మంత్రుల ముందు పెట్టినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఆయా శాఖల్లో మంత్రుల పనితీరు, పార్టీకి నష్టం చేకూర్చే చర్యల ఆధారంగా అధిష్ఠానం మంత్రులకు ఏ, బీ, సీ గ్రేడ్లు ఇచ్చినట్లు తెలిసింది. ఆయా వివరాలను మంత్రుల ముందు పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. పనితీరును మెరుగు పరుచుకోవాలని పలువురికి సూచించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో ఆయా మంత్రుల పనితీరుపై అధిష్ఠానం దృష్టిసారిస్తుందని స్పష్టం కూడా చేసినట్టు తెలిసింది. శాఖల పరంగా ఇద్దరి నుంచి ముగ్గురు మంత్రుల పనితీరు అస్సలు బాగా లేదన్న అభిప్రాయంతో ఉన్న అధిష్ఠానం.. వారికి సీ గ్రేడు కేటాయించినట్లు తెలుస్తోంది. అయితే, స్థానిక ఎన్నికల్లో సరైన పనితీరు చూపించని, శాఖల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించని మంత్రులను ఆయా శాఖల నుంచి తప్పించి వారికి వేరే శాఖలు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. మంత్రివర్గం, శాఖల పునర్వ్యవస్థీకరణ చేపట్టే క్రమంలోనే పెండింగ్‌లో ఉన్న మూడు పదవులనూ కూడా భర్తీ చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# గిరి ప్రదక్షిణలో ఉప్పొంగిన భక్తి భావం

## సండే ఒక్క రోజే లక్ష మంది భక్తుల దర్శనం

## సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## యాదగిరిలో భక్తజనుల కోలాహలం

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా నేడు గిరి ప్రదక్షిణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో ప్రారంభించారు. గిరి ప్రదక్షిణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటుగా వేలాదిమంది భక్తులు గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు.

**కెమెరాల ఏర్పాటు పరిశీలించిన వెంకట్రావు**

కెమెరాలను అన్ని చోట్ల ఏర్పాటు చేయించి మానిటరింగ్ సిస్టమ్ లో వాటి పని తీరును పరశీలన చేయుచున్న కార్యనిర్వాహనాదికారి శ్రీ వెంకట్రావు

**కొండపైన సాంస్కృతిక కార్యక్రమాలు**

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ సద్గురు త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ బృందంలి (హైదరాబాద్) వారిచే భక్తిసంగీతం కార్యక్రమము నిర్వహించబడింది.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు తేదీ.08-6-2025న, నటరాజ నృత్య నికేతన్ హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమానికి శ్రీ-యుత కార్యనిర్వహణాధికారి గారు విచ్చేసి కళాకారులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి మహా పుణ్యక్షేత్రంలో స్వాతి నక్షత్ర మహోత్సవమును పురస్కరించుకొని ఉదయము శ్రీ స్వామివారికి శతఘటాభిషేకము జరిగినది. సాయంకాలము శ్రీ స్వామివారిని పురవీధులలో ఊరేగించి బంగారు రథం పై వేంచేపు చేసి ఆరాధించడం జరిగినది. ఈ మహోత్సవంలో ఆలయ కార్య నిర్వహణాధికారి గారు, అనువంశిక ధర్మకర్త, ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు అయినారు

**శ్రీవారిని దర్శించుకున్న లక్ష మంది భక్తులు**

సెలవులు ముగింపు సందర్భముగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు సుమారు లక్ష మంది భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు కొండచుట్టూ గిరిప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ పర్యాయము గిరి ప్రదక్షిణలో స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్ర ప్రజలు పాల్గొన్నారు భక్తుల సౌలభ్యము దృష్ట్యా ఉదయము 09. వరకు ఉచిత దర్శనములు ఏర్పాటు చేయబడినది.



శ్రీవారి ఖజానాకు రూ. 85,57,558
శ్రీస్వామివారిఆదాయము 85,57,558
ఆదాయం సమకూరింది.
శ్రీ స్వామి వారికి 4080మంది భక్తులు తలనీలాలు సమర్పించారనీ ఈఓ తెలిపారు.

| | |
|---|---|
| కళ్యాణ కట్ట | 2,04,000/- |
| ప్రధాన బుకింగ్. | 4,79,200/- |
| కైంకర్యములు | 5,501/- |
| సుప్రభాతం. | 16,200/- |
| బ్రేక్ దర్శనం. | 10,65,900/- |
| వ్రతాలు | 2,18,400/- |
| వాహన పూజలు | 21,300/- |
| %ఎ×గ్రా% దర్శనం | 15,60,000/- |
| ,ప్రచారశాఖ | 35,250/- |
| పాతగుట్ట | 1,44,460/- |
| కొండపైకి వాహన ప్రవేశం | 8,66,500/- |
| యాదఋషి నిలయం | 4,05,274/- |
| సువర్ణ పుష్పార్చన | 1,52,696/- |
| శివాలయం | 12,600/- |
| శాశ్వత పూజలు | 20,000/- |
| పుష్కరిణ | 1900/- |
| ప్రసాదవిక్రయం | 27,07,020/- |
| లాకర్స్ | 400/- |
| అన్నదానం | 48,597/- |
| లీజెస్ | 5,92,360/- |

















# ఆకట్టుకున్న హరీష్ డాన్స్ అకాడమీ నృత్యాలు



రాయగిరి చెరువు వద్ద ఏర్పాటు చేసిన యాదాద్రి శిల్పారామములు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హరీష్ డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. శని, ఆదివారం సాయం సంధ్య వేళ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కూచిపూడి ముఖ్య ప్రదర్శన శిల్పారామం చేయడానికి వచ్చిన ఆహుతులను ఎంతగానో ఆహ్లాద పరిచింది. హరీష్ డాన్స్ అకాడమీ వారిచే జరిగిన నృత్య ప్రదర్శన గణేశ గణేశ కౌతం, పిడికిట తలంబ్రాలు పెళ్లికూతురు, నరసింహ స్తుతి, అల్లరింపు, తారంగం, కృష్ణ ముకుందా మురారి అంటూ చిన్నారులు ప్రదర్శన ఎంతో అద్భుతంగా జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నారి నృత్య కళాకారులు దివ్యశ్రీ ,శ్రీనిక, సాత్విక శ్రీ, సువర్ణ ,అర్చన శ్రీవల్లి ,శ్రీనిక ,భవిష్య, కృష్ణప్రియ ,హరిణి, అమృత, అమన్విత ,భావన, మెదజ పాల్గొన్నారు.







# మెంతి ఆకులతో ఉపయోగాలు

## తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!



మెంతులను మనం వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం మెంతులకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. మెంతులు కేవలం రుచి కోసమే కాక ఔషధంగా కూడా పనిచేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తినవచ్చు. లేదా మెంతులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. అలాగే మెంతి గింజల పేస్ట్‌ను తలకు లేదా ముఖానికి ఉపయోగిస్తారు. ఇక కేవలం మెంతులు మాత్రమే కాదు, మెంతి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి ఆకులను కొందరు కూరల్లో వేస్తుంటారు. దీంతో కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే మెంతి ఆకులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఆకులతో కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేందుకు దోహదం చేస్తుంది. తీవ్రమైన మలబద్దకం ఉన్నా సరే రోజూ మెంతి ఆకులను ఉడకబెట్టి తింటుంటే తగ్గిపోతుంది. మెంతి ఆకులను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి సమస్యలను మెంతి ఆకులు తగ్గిస్తాయి. ఈ ఆకులను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మెంతి ఆకుల జ్యూస్‌ను ఉదయం తాగుతుంటే కొవ్వును కరిగించుకోవచ్చు. దీంతో బరువు కూడా తగ్గుతారు.

**షుగర్ వ్యాధికి..**

మెంతులను తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే మెంతులు చాలా చేదుగా ఉంటాయి. కనుక వీటిని అందరూ తినలేరు. అలాంటి వారు మెంతి ఆకులను తినవచ్చు. ఇవి కూడా చేదుగానే ఉంటాయి. కానీ మెంతులతో పోలిస్తే వాటి ఆకులు కాస్త తక్కువ చేదుగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తినవచ్చు. వీటిని రసం తీసి తాగవచ్చు. లేదా కూరగా అయినా వండుకుని తరచూ తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి మెంతి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. మెంతి ఆకులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

మెంతి ఆకుల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు తరచూ మెంతి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. మెంతి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని సైతం మెరుగు పరుస్తాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం నుంచి బయట పడవచ్చు. ఇలా మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో రోజూ ఉడకబెట్టి తినాలి. లేదా రసం అయినా తాగవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.



# పురుషులలో స్పెర్మ్ కౌంట్ పెరగాలంటే..

సంతాన లేమి సమస్య ప్రస్తుతం చాలా మందిని కలవరపెడుతోంది. చాలా మంది దంపతులు సంతానం కోసం పరితపించిపోతున్నారు. పిల్లలు కలగడం లేదని వాపోతున్నారు. ఏం చేసినా కూడా సంతాన భాగ్యం పొందలేకపోతున్నామని విచారిస్తున్నారు. సంతాన లేమికి స్త్రీ, పురుషులు ఇద్దరూ లేదా ఇద్దరిలో ఎవరో ఒకరు కారణం అవుతారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇద్దరిలో లోపం లేకపోయినా పిల్లలు కలగరు. అందుకు అనేక కారణాలు ఉంటాయి. పురుషుల విషయానికి వస్తే ప్రధానంగా వీర్యం నాణ్యంగా లేకపోవడం, శుక్ర కణాలు ఆరోగ్యంగా లేకపోవడం, కదలిక ఉండకపోవడం వంటివి కారణం అవుతాయి. అందుకనే ఫెర్టిలిటీ స్పెషలిస్టులు పురుషులను వీర్యం వృద్ధి చేసే ఆహారాలను తినాలని చెబుతుంటారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కోడిగుడ్డు..**

రోజుకో కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు చెబుతుంటారు. అయితే పురుషులు మాత్రం కచ్చితంగా రోజుకు ఒక ఉడకబెట్టిన కోడిగుడ్డును తినాల్సిందే. ఎందుకంటే గుడ్డులో విటమిన్ ఇ, ప్రోటీన్లు, కోలిన్ ఉంటాయి. ఇవి వీర్యం వృద్ధి చెందేలా చూస్తాయి. శుక్ర కణాల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. అలాగే రోజుకు ఒక క్యారెట్‌ను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. క్యారెట్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి స్పెర్మ్ కౌంట్ పెరిగేందుకు సహాయం చేస్తాయి. రోజూ 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను కాల్చి తింటుండాలి. స్పెర్మ్ కౌంట్‌ను పెంచడంలో ఇవి ఎంతగానో సహాయ పడతాయి. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్, సెలీనియం, విటమిన్ బి6 పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని సైతం పెంచుతాయి.

**చేపలు..**

డార్క్ చాక్లెట్లను కూడా పురుషులు తరచూ తింటుండాలి. వీటిలో ఎల్-ఆర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది స్పెర్మ్ కౌంట్ పెరిగేందుకు సమాయం చేస్తుంది. శుక్ర కణాల్లో కదలిక సరిగ్గా ఉండేలా చూస్తుంది. ఫ్యాటీ ఫిష్ అయిన సాల్మన్, సార్డైన్స్, ట్యూనా వంటి చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి మన దగ్గర చాలా అరుదుగా లభిస్తాయి. కనుక వీటికి బదులుగా సముద్రపు చేపలను తినవచ్చు. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి స్పెర్మ్ కౌంట్ పెరిగేలా చేస్తాయి. పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే దానిమ్మ పండ్లు, నారింజ, స్ట్రాబెర్రీలు, అరటి పండ్లు, జామ పండ్లు, బాదంపప్పు, అవిసె గింజలు, నువ్వులు, నెయ్యి, చికెన్, మటన్ లివర్ వంటి ఆహారాలను తింటున్నా కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ పెరుగుతుంది. ఇవి శృంగార సామర్థ్యాన్ని పెంచేందుకు కూడా దోహదం చేస్తాయి. టెస్టోస్టిరాన్ ఉత్పత్తిని పెంచుతాయి. సంతానం కలిగే అవకాశాలను మెరుగు పరుస్తాయి.

**గుమ్మడికాయ..**

గుమ్మడికాయలను లేదా వాటి విత్తనాలను తరచూ తింటున్నా కూడా పురుషుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ పురుషుల ప్రత్యుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. స్పెర్మ్ కౌంట్ పెరిగేలా చేస్తాయి. శుక్ర కణాల కదలిక సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతోపాటు పాలకూరను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో విటమిన్ బి9, విటమిన్ సి ఉంటాయి. ఇవి వీర్యం అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. వాల్ నట్స్ ను రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్, విటమిన్ బి6, జింక్, సెలీనియం సమృద్ధిగా ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ వాల్ నట్స్‌ను పురుషులు తింటే స్పెర్మ్ కౌంట్ పెరగడమే కాదు, శుక్ర కణాలు బాగా యాక్టివ్‌గా మారుతాయి. సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

# దగ్గు వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారా..

## అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!



సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే జలుబు, జ్వరం తగ్గుతాయి కానీ దగ్గు మాత్రం అలాగే ఉంటుంది. ముఖ్యంగా జలుబు తగ్గే దశలో దగ్గు విపరీతంగా వస్తుంది. కొందరికి జలుబు లేకపోయినా విపరీతంగా దగ్గు మాత్రం ఉంటుంది. ఇది తీవ్ర ఇబ్బందిని కలగజేస్తుంది. అయితే దగ్గు నుంచి బయట పడాలంటే చాలా మంది మెడిసిన్‌ను తెచ్చి వేసుకుంటారు. దగ్గు సిరప్ తాగుతారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, దగ్గు వెంటనే తగ్గిపోతుంది. అలాగే ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఆ ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**తేనె..**

దగ్గును సహజసిద్ధంగా తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనె సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. గొంతులో ఏర్పడే గరగరను తగ్గిస్తుంది. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తేనెను వాడడం వల్ల దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చని తేలింది. ఇక తేనెను ఎలా వాడాలంటే.. 1 లేదా 2 టీస్పూన్ల తేనెను నేరుగా అలాగే తినాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. ఈ విధంగా తేనెను తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీటిని గొంతులో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా గొంతులో ఏర్పడే గరగర, దగ్గు, నొప్పి తగ్గుతాయి. అందుకు ఏం చేయాలంటే పావు టీస్పూన్ నుంచి అర టీస్పూన్ ఉప్పును 200 ఎంఎల్ గోరు వెచ్చని నీటిలో బాగా కలపాలి. ఈ నీళ్లను గొంతులో పోసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. తరువాత ఉమ్మేయాలి. ఇలా రోజుకు 3 లేదా 4 సార్లు చేస్తున్నా కూడా దగ్గు తగ్గిపోతుంది.

**హెర్బల్ టీ..**

దగ్గు సమస్య ఉన్నవారు ద్రవాలను అధికంగా తీసుకోవాలి. దీని వల్ల కఫం కరిగి బయటకు వస్తుంది. దగ్గు తగ్గిపోతుంది. గోర వెచ్చని నీళ్లు, సూప్, గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి, పుదీనా టీ వంటివి తాగాలి. అయితే దగ్గు ఉన్నవారు కెఫీన్ ఉండే టీ, కాఫీలను కొద్ది రోజుల పాటు తాగడం మానేస్తే మంచిది. బదులుగా హెర్బల్ టీ లేదా గ్రీన్ ఈ వంటివి సేవించాలి. కొందరు మద్యం సేవిస్తే దగ్గు, జలుబు తగ్గిపోతాయని భావిస్తారు. కానీ ఇందులో నిజం లేదు. నిజానికి మద్యం సేవిస్తే శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. దీంతో గొంతు త్వరగా తడి ఆరిపోతుంది. అప్పుడు దగ్గు ఇంకా ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక దగ్గు ఉన్నవారు మద్యం సేవించకూడదు.

**అల్లం..**

దగ్గు తగ్గేందుకు అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి దగ్గును తగ్గేలా చేస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి తాగుతుండాలి. లేదా నేరుగా ఒక టీస్పూన్ అల్లం రసం సేవించవచ్చు. రోజుకు 3 సార్లు ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమిలి తింటున్నా కూడా దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అతి మధురం చూర్ణం కూడా దగ్గును తగ్గించేందుకు అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే 2 వారాలకన్నా ఎక్కువగా దగ్గు ఉన్నా తరచూ కఫం పడుతున్నా కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేయకూడదు.

# సాయంత్రం సమయంలో చిరుతిండికి

సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది ఏం చిరు తిండి తిందామా అని ఆలోచిస్తుంటారు. ప్రస్తుతం చాలా మంది అనారోగ్యకరమైన ఆహారాలనే స్నాక్స్ రూపంలో తింటున్నారు. దీంతో వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. అయితే సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తింటే దాంతో పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలగడమే కాదు, పోషకాలు కూడా లభిస్తాయి. అలాగే వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి స్నాక్స్‌లో అంజీర్ ఒకటి అని చెప్పవచ్చు. ఇవి పండ్లుగా, డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ మనకు అందుబాటులో ఉన్నాయి. అయితే పండ్లు లభించాలంటే కేవలం సీజన్‌లోనే వస్తాయి. కానీ అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను మనం ఎప్పుడైనా కొనవచ్చు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను 3 లేదా 4 తీసుకుని ఉదయం నీటిలో నానబెట్టాలి. సాయంత్రం సమయంలో వీటిని స్నాక్స్‌లా తినాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.



**బరువు తగ్గేందుకు..**

అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ అనే వ్యాధితో బాధ పడేవారికి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా రాత్రి పూట ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**300కు పైగా జీవక్రియలకు..**

అంజీర్ పండ్లలో మన శరీరానికి ఉపయోగపడే అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. కండరాలను పటిష్టం చేస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను తింటుంటే పొటాషియం కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. డ్రై అంజీర్ పండ్లను తింటే మెగ్నిషియం కూడా అధికంగానే పొందవచ్చు. ఇది మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక చర్యలను ప్రేరేపిస్తుంది. దీంతో కండరాలు, నాడులు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ అదుపులో ఉంటుంది.



# రింకు సింగ్, ప్రియా సరోజ్ నిశ్చితార్థం..

టీమిండియా యువ క్రికెటర్ రింకు సింగ్, సమాజ్ వాది పార్టీ ఎంపీ ప్రియా సరోజ్ లైఫ్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. జూన్ 8న ఆదివారం రోజు ఈ జంట నిశ్చితార్థం చేసుకున్నారు. లక్నోలోని ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్ సెంట్రమ్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఘనంగా ఉంగరాల మార్పిడి వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాజకీయ, క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై జంటను ఆశీర్వదించారు. క్రికెట్ మైదానంలో ఫినిషింగ్ షాట్లతో దూకుడు చూపించే రింకు, జీవిత భాగస్వామిగా ప్రియా సరోజ్‌ను ఎంచుకోవడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీరి పెళ్లి నవంబర్ 18న వారణాసిలో జరగనుంది.

**ప్రముఖ అతిథులు హాజరు**

ఈ వేడుకలో రింకు సింగ్ తెల్లటి దుస్తులలో కనిపించగా, ప్రియా సరోజ్ గులాబీ రంగు దుస్తులు ధరించింది. ప్రియా సరోజ్ వేదికపైకి చేరుకోగానే, ఆమె నవ్వుతూ కనపించింది. తరువాత, ఇద్దరూ నవ్వుతూ ఫోటోలకు పోజులిచ్చారు. ఈ కార్యక్రమానికి దాదాపు 300 మంది అతిథులు హాజరయ్యారు. వీరిలో సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేష్ యాదవ్, ప్రొఫెసర్ రాంగోపాల్ యాదవ్, జయా బచ్చన్, భారత క్రికెట్ నియంత్రణ మండలి ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఉన్నారు.

**ప్రత్యేక వంటకాలు..**

నిశ్చితార్థం కోసం ఇద్దరూ ప్రత్యేక ఉంగరాలను కొనుగోలు చేశారు. ప్రియ సరోజ్ కోల్‌కతా నుంచి ఒక డిజైనర్ ఉంగరాన్ని కొనుగోలు చేయగా, రింకు ముంబై నుంచి ఒక ప్రత్యేక ఉంగరాన్ని ఆర్డర్ చేశాడు. రెండు ఉంగరాల మొత్తం ధర దాదాపు రూ. 2.5 లక్షలు ఉంటుందని తెలిసింది. ఈ జంట ఎంపిక ప్రకారం మెనూ కూడా ప్రత్యేకంగా తయారు చేయించారు. ప్రియా తనకు ఇష్టమైన బెంగాలీ వంటకాలైన రసగుల్లా, కాజు పనీర్ రోల్‌లను చేర్చింది. రింకుకు ఇష్టమైన పనీర్ టిక్కా, మటర్ మలై కూడా మెనూలో చేర్చారు.

**రింకు సింగ్ కెరీర్**

27 ఏళ్ల రింకు సింగ్ ఇటీవలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రింకు సింగ్ 11 ఇన్నింగ్స్‌లలో 29.42 సగటు, 153.73 స్ట్రైక్ రేట్‌తో 206 పరుగులు చేశాడు. రింకు సింగ్ ఇప్పటివరకు భారతదేశం తరపున 2 వన్డేలు, 33 టీ20 మ్యాచ్‌ల్లో పాల్గొన్నాడు. ఈ సమయంలో అతను వన్డేలో 27.50 సగటుతో 55 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20లో రింకు 42.00 సగటుతో 546 పరుగులు చేశాడు.

# ఇండియా జట్టుకు కొత్త కోచ్..



భారత క్రికెట్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. సౌతాఫ్రికా స్పోర్ట్స్ నిపుణుడు ఆడ్రియన్ లె రూక్స్ మళ్లీ భారత జట్టు కోచ్‌గా వచ్చాడు. ఆయన 2002 నుంచి 2003 వరకు కూడా భారత జట్టుకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఇప్పుడు మరోసారి అదే బాధ్యతలు చేపట్టాడు. ఇప్పటివరకు భారత జట్టుకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా సోహమ్ దేసాయ్ వ్యవహరిస్తున్నారు. అయితే, ఇంగ్లాండ్ టూర్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి ప్రధాన కారణం ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం, ఇంగ్లాండ్ వాతావరణానికి తగ్గట్టుగా శారీరకంగా వారిని సిద్ధం చేయడమే.

**లార్డ్స్ లో ట్రైనింగ్**

భారత జట్టు ఇప్పటికే లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ట్రైనింగ్‌ను ప్రారంభించింది. బీసీసీఐ అందుకు సంబంధించిన సన్నాహకాల వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ట్రైనింగ్‌లో ప్రధానంగా ఫాస్ట్ బౌలర్లు బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ పాల్గొన్నారు. వీరితో పాటు నూతన టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్, వికెట్‌కీపర్ రిషభ్ పంత్, ఆల్‌రౌండర్ జడేజా కూడా పాల్గొన్నారు. ఈ టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు హెడ్ కోచ్‌గా మాత్రం గౌతమ్ గంభీర్ ఉన్నారు.

**37వ టెస్ట్ కెప్టెన్**

ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌లో భారత జట్టు కొత్త యుగాన్ని ప్రారంభించనుందని చెప్పవచ్చు. ఎందుకంటే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత యువ ఆటగాడు శుభమన్ గిల్ కెప్టెన్‌గా నియమితులయ్యాడు. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో 37వ కెప్టెన్‌గా గిల్ బాధ్యతలు చేపట్టాడు. అతని నాయకత్వంలో యంగ్ టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌లో ఎలాగైనా విజయం సాధించాలని భావిస్తోంది. ఈ క్రమంలో విరాట్, రోహిత్ లేకుండా ఎలా రాణిస్తారో చూడాలి మరి.

**ఐదు టెస్టుల సిరీస్**

భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జూన్ 20న లీడ్స్‌లో మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. తర్వాత మ్యాచ్‌లు వరుసగా Edgbaston, Lords, Old Trafford, The Oval వేదికలపై జరుగుతాయి. ఇక్కడ 2007 తర్వాత భారత్ ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతుండటం విశేషం. మరోవైపు కొందరు ఇండియా ఏ ఆటగాళ్లు సీనియర్ జట్టు సభ్యులతో పాటు ఇప్పటికే ఇంగ్లాండ్ చేరుకున్నారు.

# వేట మొదలుపెట్టిన టీమిండియా..

## వీడియో చూస్తే ప్యూర్ గూస్‌బంప్స్!

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్.. ఈ ముగ్గురూ లేని భారత టెస్ట్ జట్టును ఊహించడం కష్టమే. గత కొన్నేళ్లుగా టీమిండియాకు అన్నీ తామై నిలిచారీ త్రిమూర్తులు. మన జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. అయితే తక్కువ వ్యవధిలోనే ముగ్గురూ రిటైర్‌మెంట్ ప్రకటించారు. దీంతో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో భారత్ ఎలా ఆడుతుందో అనే అనుమానాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో ఇంగ్లీష్ గడ్డపై అడుగుపెట్టారు టీమిండియా ప్లేయర్లు. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ నేతృత్వంలోని కుర్రాళ్ల బృందం ఉరిమే ఉత్సాహంతో ప్రాక్టీస్ సెషన్‌ను మొదలుపెట్టారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

**బెండు తీయడం ఖాయం!**

ప్రఖ్యాత లార్డ్స్ స్టేడియంలో గిల్ అండ్ కో ప్రాక్టీస్ చేస్తున్న సందర్భంగా తీసిన వీడియోను బీసీసీఐ అభిమానులతో పంచుకుంది. ఇందులో జట్టు ఆటగాళ్లంతా పరుగులు తీస్తూ చెమటోడ్చుతూ కనిపించారు. రన్నింగ్‌తో పాటు ఫుట్‌బాల్ సాధన చేస్తూ దర్శనమిచ్చారు. కెప్టెన్ గిల్, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫీల్డింగ్ డ్రిల్స్ చేయడాన్ని వీడియోలో చూడొచ్చు. హెడ్ కోచ్ గౌతం గంభీర్ అటు ఫీల్డింగ్ సెషన్స్‌తో పాటు ఇటు ఫిట్‌నెస్ డ్రిల్స్‌ను కూడా దగ్గరుండి గమనిస్తూ కనిపించాడు. ఇంగ్లండ్ గ్రౌండ్స్‌కు తగ్గట్లు ఫీల్డింగ్‌లో చేసుకోవాల్సిన మార్పులపై కోచ్ టి దిలీప్ కుర్రాళ్లతో చర్చిస్తూ కనిపించాడు. అటు పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో మాట్లాడుతూ దర్శనమిచ్చాడు. ఇంగ్లండ్ జట్టు బెండు తీసేందుకు లండన్‌లో ల్యాండ్ అయిన భారత బృందం.. ఇలా జోరుగా ప్రాక్టీస్ చేస్తూ తాము వేటాడేందుకు సిద్ధమని చెప్పకనే చెప్పేశారు.









# రోహిత్-కోహ్లీకి అరుదైన గౌరవం..

## ఆస్ట్రేలియాను మెచ్చుకోవాల్సిందే!



ఆధునిక క్రికెట్‌పై చెరగని ముద్ర వేశారు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. ఆడిన ప్రతి దేశంలోనూ అదరగొట్టారీ స్టార్లు. టీ20, వన్డే, టెస్ట్ అనే తేడాల్లేకుండా బరిలోకి దిగితే చాలు.. పరుగుల వర్షం కురిపించడమే ధ్యేయంగా ఆడుతూ వచ్చారు. అయితే పొట్టి ప్రపంచ కప్-2024 తర్వాత టీ20లకు గుడ్‌బై చెప్పిన ఈ ద్వయం.. ఇటీవలే టెస్టులకూ రిటైర్‌మెంట్ ప్రకటించారు. ఇకపై వన్డేల్లో మాత్రమే కొనసాగుతామని వెల్లడించారు. దీంతో అభిమానులు తెగ బాధపడుతున్నారు. కనీసం ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడకుండా రిటైర్ అవడం ఏంటని ఫీల్ అవుతున్నారు. సత్కరించే అవకాశం కూడా ఇవ్వరా అని వాపోతున్నారు. ఈ తరుణంలో రోహిత్-కోహ్లీ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా చేస్తున్న పని తెలిసి ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. అసలు సీఏ ఏం చేసిందంటే..

**ఘనమైన వీడ్కోలు..**

టెస్టులకు రిటైర్‌మెంట్ ఇచ్చేసిన రోహిత్-కోహ్లీని సత్కరించాలని క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది. ఈ ఏడాది ఆఖర్లో జరిగే వన్డే సిరీస్ సమయంలో రోకో జోడీని ప్రత్యేకంగా గౌరవించాలని డిసైడ్ అయింది. ఇద్దరు భారత స్టార్లకు ఘనమైన వీడ్కోలుకు ప్లాన్ చేస్తోంది. 'రోహిత్-కోహ్లీ ఆస్ట్రేలియా గడ్డ మీద ఆడటం బహుశా ఇదే చివరిసారి కావొచ్చు. అందుకే వాళ్లిద్దరికీ ఘనమైన వీడ్కోలు ఇవ్వాలని అనుకుంటున్నాం. అంతర్జాతీయ క్రికెట్‌కు వాళ్లు అందించిన సేవలకు గానూ గ్రాండ్ ఫేర్‌వెల్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాం' అని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో టాడ్ గ్రీన్‌బెర్గ్ చెప్పుకొచ్చారు. కాగా, మూడు వన్డేల కోసం ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆస్ట్రేలియాకు పయనం కానుంది టీమిండియా. అక్టోబర్ 19న తొలి వన్డే, 23న రెండో వన్డే, 25వ తేదీన ఆఖరి మ్యాచ్ జరుగుతాయి. ఇది తెలిసిన నెటిజన్స్.. ఆసీస్ బోర్డుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. దిగ్గజాలను గౌరవించడం గొప్ప విషయమని అంటున్నారు. ప్రత్యర్థి ఆటగాళ్లయినా గేమ్‌కు వాళ్లు అందించిన సేవలకు గుర్తుగా ఇలా వేడుకకు ప్లాన్ చేయడం భేష్ అని మెచ్చుకుంటున్నారు.

# ఇంగ్లండ్‌కు బుమ్రా భయం..



టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఇంగ్లండ్‌తో 5 టెస్టుల సిరీస్ కోసం లండన్‌కు చేరుకున్న బుమ్రా.. అలా ల్యాండ్ అయ్యాడో లేదో సాధన షురూ చేసేశాడు. ప్రఖ్యాత లార్డ్స్ స్టేడియంలో బుమ్రా పరుగులు తీస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టీమ్ క్యాంప్‌లో జాయిన్ అయిన స్పీడ్‌గన్.. రన్నింగ్‌తో పాటు బౌలింగ్ డ్రిల్స్ చేస్తూ కనిపించాడు. గ్యాప్‌లో బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో కలసి అతడు మాట్లాడటాన్ని కూడా వీడియోలో చూడొచ్చు. బుమ్రా సాధన చూసి ప్రత్యర్థి బ్యాటర్లు వణుకుతున్నారని తెలుస్తోంది.

**వణుకుతున్న బ్యాటర్లు!**

కోచ్‌తో బుమ్రా సుదీర్ఘంగా చర్చించడం, గ్రౌండ్‌లో రేసుగుర్రంలా పరుగులు తీయడం, ఫుల్ ఫిట్‌గా కనిపించడంతో ఇంగ్లండ్ శిబిరంలో కలవరం మొదలైనట్లు తెలుస్తోంది. ఎక్కడ తమ పని ఫినిష్ చేస్తాడోనని ఇంగ్లీష్ బ్యాటర్లు భయపడుతున్నారట. అతడి ఫిట్‌నెస్ చూసి అవాక్కవుతున్నారట. 3 టెస్టులు ఆడితే గొప్ప అనుకుంటే.. ఇప్పుడు 5 టెస్టులు పక్కా ఆడేలా కనిపిస్తున్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆతిథ్య జట్టుకు దబిడిదిబిడేనని అంటున్నారు. స్టోక్స్ సేన కాచుకో.. అంటూ సవాల్ విసురుతున్నారు. కాగా, ఇంగ్లండ్ టూర్ కోసం ఇటీవల భారత జట్టును ప్రకటించిన సమయంలో బుమ్రా మూడు మ్యాచులు మాత్రమే ఆడే అవకాశం ఉందని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. దీంతో అతడి ఫిట్‌నెస్‌పై అనుమానాలు నెలకొన్నాయి. అయితే భారత ట్రెయినింగ్ సెషన్‌లో మాత్రం పేస్ గన్ ఉత్సాహంగా పాల్గొనడం, ఫిట్‌గా కనిపించడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన టీమ్‌కు తిరుగులేదని అంటున్నారు.

# సూర్యవంశీ సిక్సుల వర్షం..

ఈ రాక్షసుడ్ని ఆపడం అయ్యే పనికాదు!

యువ కెరటం వైభవ్ సూర్యవంశీ తగ్గేదేలే అంటూ దూసుకెళ్తున్నాడు. సిక్సుల వర్షం కురిపిస్తున్నాడు. ఐపీఎల్-2025లో ధనాధన్ ఇన్నింగ్స్‌లతో అదరగొట్టిన వైభవ్.. అదే ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తాజాగా అండర్-19 ఎన్‌సీఏ క్యాంప్‌లో అతడు విశ్వరూపం చూపించాడు. భారీ షాట్లతో బౌలర్లను హడలెత్తించాడీ 14 ఏళ్ల బ్యాటర్. త్వరలో జరిగే ఇంగ్లండ్ టూర్ కోసం సన్నద్ధమవుతోంది భారత అండర్-19 టీమ్. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఈ జట్టు క్యాంప్ నడుస్తోంది. ఇందులో పాల్గొన్న వైభవ్.. అగ్రెసివ్ బ్యాటింగ్‌తో బౌలర్లకు చుక్కలు చూపించాడు.

**దంచుడే దంచుడు..**

గ్రౌండ్‌లోని నలువైపులా భారీ షాట్లు బాదుతూ బౌలర్లకు బంతులు వేయాలంటే వణికేలా చేశాడు సూర్యవంశీ. స్పిన్నర్లపై శివాలెత్తిన యువ బ్యాటర్.. పేసర్ల బౌలింగ్‌లోనూ క్రీజు విడిచి బిగ్ సిక్సులు కొట్టాడు. స్పిన్నర్ల బౌలింగ్‌లో మోకాళ్లపై కూర్చొని బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. అతడి పవర్ హిట్టింగ్, బంతిని అంచనా వేసిన తీరు, బౌలర్ల పేస్‌ను వినియోగించుకున్న విధానం, షాట్ మేకింగ్, షాట్స్ రేంజ్.. ఇలా అంతా అదిరిపోయాయనే చెప్పాలి. సుదీర్ఘ అనుభవం ఉన్న బ్యాటర్ మాదిరిగా బౌలర్లతో ఓ ఆటాడుకున్నాడు సూర్యవంశీ. భారీ షాట్లతో వాళ్లపై విరుచుకుపడ్డాడు. అతడి బ్యాటింగ్‌ను మెచ్చుకుంటున్నారు నెటిజన్స్. ఈ చిచ్చరపిడుగు జోరు మామూలుగా లేదుగా.. బౌలర్లకు నరకం చూపిస్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు. ఇలాగే ఆడుతూ పోతే త్వరలో టీమిండియాలోకి ఎంట్రీ ఇవ్వడం ఖాయం అని చెబుతున్నారు. కాగా, గతేడాది అండర్-19 ఆసియా కప్‌లో ఆడిన సూర్యవంశీ.. 5 ఇన్నింగ్స్‌ల్లో 176 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో 35 బంతుల్లో సెంచరీ చేసి ఓవర్‌నైట్ స్టార్‌గా మారాడు.





# గ్రాండ్‌గా అఖిల్ రిసెప్షన్

## సీఎం రేవంత్‌రెడ్డి హాజరు

అక్కినేని నాగార్జున రెండవ కుమారుడు అక్కినేని అఖిల్%-% జైనాబ్ రిసెప్షన్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఆదివారం గ్రాండ్‌గా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి హాజరై, వధువరులను ఆశీర్వదించారు. గత శుక్రవారం (జూన్ 6)హైదరాబాద్ లోని నాగార్జున నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వివాహం జరుగగా, రిసెప్షన్ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ రిసెప్షన్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు దంపతులు, రామ్ చరణ్–ఉపాసన, నాని, నిఖిల్, దర్శకులు సుకుమార్, బుచ్చిబాబు సానా తదితరులు కూడా విచ్చేశారు. అలానే కోలీవుడ్ స్టార్ సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అంతే కాకుండా తెలంగాణ మంత్రులు కూడా ఈ వేడుకకు హాజరైనట్టు తెలిసింది.







# పింక్ శారీలో వయ్యారాలు వలకబోస్తున్న అషిక రంగనాథ్

కన్నడ బ్యూటీ అషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన 'అమిగోస్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఈ బ్యూటీ. తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. అలాగే తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కింగ్ నాగార్జున సరసన 'నా సామి రంగా' చిత్రంలో నటించింది. ఈ మూవీలో ఈ భామ, యాక్టింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక రీసెంట్‌గా కన్నడ స్టార్ హీరో సిద్ధార్థ్ సరసన 'మిస్ యూ' మూవీలో నటించింది. అయితే ఈ చిత్రం కోలీవుడ్‌లో హిట్ టాక్ తెచ్చుకున్నప్పటికీ తెలుగులో మాత్రం డిజాస్టర్‌గానే మిగిలింది. ప్రస్తుతం ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో తన గ్లామర్ దోస్‌తో అమాంతం కుర్రకారును రెచ్చగొతున్న అషికా తాజాగా తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పింక్ శారీలో వయ్యారాలు వలకబోస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో ఉన్న పిక్స్‌కు క్యూట్ స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన మేడం సార్ మేడం అంతే అంటూ కామెంట్స్ చేస్తున్నారు.





# అడ్డంగా దొరికిపోయిన సమంత ఏకాంతంగా..

టాలీవుడ్ హీరోయిన్ సమంత దూసుకుపోతోంది. హీరోయిన్ గా అదే సమయంలో నిర్మాతగా కూడా రాణిస్తోంది హీరోయిన్ సమంత. అయితే ఈ నేపథ్యంలోనే హీరోయిన్ సమంత గురించి ఓ సంచలన విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రూమర్ బాయ్ ఫ్రెండ్ రాజ్ నిడిమోర్ తో కలిసి హీరోయిన్ సమంత దుబాయ్ కి వెళ్లినట్టు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. తాజాగా హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుందని అంటున్నారు. బ్లాక్ స్పెట్స్ పెట్టుకొని... హీరోయిన్ సమంత ఓ పోస్టు పెట్టింది. అయితే ఆమె స్పెట్స్ లో ఓ మగ వ్యక్తి నీడ స్పష్టంగా కనిపిస్తోంది. అది కచ్చితంగా ఆ ఫోటో తీసిన వ్యక్తి నీడనే. అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ ఆ ఫోటో తీసింది మాత్రం ఆమె రూమర్ బాయ్ ఫ్రెండ్ రాజ్... అంటూ ప్రచారం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ ఇద్దరు... రిలేషన్ షిప్ లో ఉన్నట్లు ప్రచారం జోరు అందుకుంది. దీనికి తగ్గట్లుగానే సమంత ప్రత్యేకంగా శ్రీకాళహస్తిలో పూజలు చేయడం కూడా.. మనం చూసాం. అతనితో పెళ్లి కావడం కోసమే ప్రత్యేకంగా సమంత పూజలు చేసిందని ప్రచారం చేశారు. ఇక ఇప్పుడు రాజ్ తో సమంత దుబాయ్ కి వెళ్లినట్లు కూడా ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో కోడై కూస్తున్నారు.



# అందాల రాశి అనడంలో సందేహమా?

టాలీవుడ్‌లో దశాబ్ద కాలం క్రితం 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమయంలో కాస్త చబ్బీగా కనిపించిన రాశి ఖన్నా ఇప్పుడు మాత్రం సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్‌గా షేర్ చేస్తోంది. సన్నగా నాజూకుగా ఉన్న రాశి ఖన్నా ఫోటోలు ఈ మధ్య కాలంలో వైరల్ అవుతూ ఉన్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో కంటే కోలీవుడ్, బాలీవుడ్‌లో ఎక్కువ బిజీగా ఉంటుంది. దాదాపు మూడు ఏళ్ల తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దూరంగా ఉన్న రాశి ఖన్నా తెలుగులో రీ ఎంట్రీకి సిద్ధం అయింది. రాశి ఖన్నా హీరోయిన్‌గా తెలుసు కదా అనే సినిమాతో రాబోతుంది. నాగ చైతన్య హీరోగా వచ్చిన థాంక్యూ సినిమాలో రాశి ఖన్నా చివరగా తెలుగు తెరపై కనిపించింది. మళ్లీ ఇన్నాళ్లకు సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందిన సినిమాలో ఈమె హీరోయిన్‌గా కనిపించబోతుంది. హీరోయిన్‌గా రాశి ఖన్నాతో పాటు 'తెలుసు కదా' సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి సైతం హీరోయిన్‌గా నటించింది. సిద్దు సినిమాలంటే యూత్‌లో మంచి బజ్ ఉంటుంది. అలాంటి హీరోకు జోడీగా నటించడం ద్వారా రాశి ఖన్నా మరోసారి టాలీవుడ్‌లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో రాశి ఖన్నా తాజాగా షేర్ చేసిన ఫోటోల గురించి ఆమె ఫాలోవర్స్‌తో పాటు మీడియా వర్గాల వారు, అభిమానులు తెగ ముచ్చటించుకుంటున్నారు.

# 'కన్నప్ప' ప్రీ రిలీజ్ వేడుక



విష్ణు మంచు నటించిన తాజా చిత్రం 'కన్నప్ప' ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. వ నామస్మరణతో చాలా విజయవంతంగా కార్యక్రమం జరిగింది. ఈ చిత్రంలో ప్రీతీ ముకుందన్ హీరోయిన్‌గా నటించారు. మోహన్‌బాబు, ఆర్.శరత్‌కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం ఇతర కీలకపాత్రల్లో నటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. ప్రీ రిలీజ్ వేడుకలో ప్రభాస్ గురించి నటుడు మోహన్‌బాబు పలు వ్యాఖ్యలు చేశారు. 'ప్రభాస్, నేనూ 'బావ.. బావ..' అనుకుంటాం. ఇప్పటికీ నేను తనకు ఫోన్ చేస్తే బావ అంటూనే మాట్లాడుతాను. తనూ అంతే.. అలా చాలా సరదాగా మా ఇద్దరి మధ్య పలకరింపులు ఉంటాయి.కన్నప్ప సినిమాను థియేటర్స్‌లో చూసి తన బిడ్డ విష్ణును ఆశీర్వదించాలని ఆయన కోరారు. మంచు విష్ణు మాట్లాడుతూ.. 'కన్నప్ప' సినిమా తీయాలనేది నా కల. ఈ సినిమా కోసం నాకు చాలామంది సహకరించారు. మా నాన్న నాకు దేవుడు. ఆయన లేకపోతే నేను లేను. ఈ సినిమాలో ఎవరెవరు నటించాలనేది కూడా అంతా శివాజ్ఞ ప్రకారమే జరిగింది.

# ఎన్నికైన 24 గంటల్లోనే..

## టీఎఫ్‌సీసీ అధ్యక్ష పదవికి రాజీనామా



**హైదరాబాద్:** తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్ సీసీ) అధ్యక్ష పదవికి సునీల్ నారంగ్ రాజీనామా చేశారు. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే తన పదవికి రాజీనామా చేయడం ప్రస్తుతం తెలుగు సినీ వర్గాల్లో సంచలనమైంది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో టీఎఫ్‌సీసీకి కొత్తగా ఎన్నికైన పాలక మండలిని ప్రకటించిన సంగతి తెలిసిందే. మూడోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్, కార్యదర్శిగా శ్రీధర్ సహా 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మాట్లాడుతూ.. థియేటర్ల వ్యవహారంలో ఆ నలుగురు ఎవరూ లేరని, యజమానుల వద్దే వారి థియేటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. హీరోలు దేవుళ్లు లాంటి వారని, వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడే సాహసం ఏ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, నిర్మాతలు చేయరని వ్యాఖ్యానించారు. అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ తుపానులాంటి వారని, ఆయన సినిమాను ఆపే అధికారం ఎవరికి లేదన్నారు. టీఎఫ్‌సీసీ అధ్యక్షుడిగా ఎన్నికై 24 గంటలు గడవక ముందే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం సునీల్ నారంగ్ ప్రకటన విడుదల చేయటం సర్వత్ర చర్చనీయాంశమైంది. తనని సంప్రదించకుండానే కొందరు ప్రకటనలు ఇస్తున్నారని అందులో ఆయన తెలిపారు. తన ప్రమేయం లేకుండా ఇచ్చిన ప్రకటనలకు తాను బాధ్యుడిని కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా పదవిలో కొనసాగలేనని స్పష్టం చేస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com